విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 8, అక్టోబరు 2024 | 8 పేజీలు

జిల్లా సమగ్ర అభివృద్ధికి ఆలోచనలు, సలహాలను స్వాగతిస్తున్నాం: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి : అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధికి ఆలోచనలు, సలహాలు, సూచనలు స్వాగిస్తున్నా మని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్ నందు సమావేశ హాలులో సర్ణాంధ్ర 2047 జిల్లా విజన్ ప్లాన్ రూపకల్పనలో భాగంగా రాబోయే ఐదు సంవత్సరాలు 2024-25 నుండి 2028-29 వరకు అన్నమయ్య జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేయడానికి గల అంశాలు, అవకాశాలు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, స్వచ్ఛంధ సంస్థలు, వ్యక్తులు తదితరులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సర్ణాంధ్ర-2047 ప్రణాళికలో భాగంగా రాష్ట్రాన్ని జిల్లాలను అన్ని విధాల అభివృద్ధి చెందేందుకు ఒక విజన్ ప్రణాళికను రూపొందించడానికి నిర్ణయించడం జరిగింది. ఈ మేరకు సర్ణాంధ్ర-2027

-2లో

ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా ..

పరిష్కరించాలి : ఎస్పీ

విశాలాంధ్ర-కడప : "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐ.పీ.ఎస్ ఆధ్వర్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వర మే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్క రిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటు వంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ తెలిపారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణహోమాన్ని ఆపాలి

- అగ్రరాజ్యం అమెరికా చమురు నిక్షేపాలను కొల్లగొట్టేందుకే యుద్ధాన్ని ప్రేరేపిస్తుంది
- పశ్చిమ ఆసియాలో శాంతిని నెలకొల్పకపోతే మూడో ప్రపంచ యుద్ధం తప్పదు

విశాలాంధ్ర-కడప రూరల్ : సోమవారం స్థానిక ఎస్టియు కార్యాలయంలో జరిగిన సంఘీభావ సదస్సులో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ డాక్టర్ శ్రీనివాసులు, ప్రముఖ న్యాయవాది దాదా హయత్, డాక్టర్ రాజా వెంగల్ రెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకట శివ, సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, బాబు బాయ్, కే సురేష్ బాబు, శివారెడ్డి, లోక్ సత్తా కృష్ణ, డాక్టర్ మల్లెల భాస్కర్, సుబ్రహ్మణ్యం, విజయలక్ష్మి, కేసీ బాదుల్లా, దస్తగిరి రెడ్డి, మనోహర్ రెడ్డి, మునయ్య, భాగ్యలక్ష్మి, చంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, శంకరయ్య, శివశంకర్, జయరామయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు. అక్టోబరు 7, 2023న పలస్తీనా భూభాగమైన గాజాపై ఇజ్రాయిల్ దురాక్రమణ ప్రారంభమై నేటికి సంవత్సరం. పలస్తీనా జాతి నిర్మూలనే లక్ష్యంగా ఇజ్రాయిల్ నరమేథం సాగిస్తోంది. ఏడాదిలో 42వేల మంది పలస్తీనియన్లను కిరాతకంగా చంపింది. మృతుల్లో చిన్నారులు, మహిళలే అధికం. ఇజ్రాయిల్ దాడుల్లో 97,166 మంది గాయపడ్డారు. ప్రపంచ దేశాల ప్రజలు లక్షల సంఖ్యల్లో వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలుపుతున్నా. ఐరాస తీర్మానించినా ఇజ్రాయిల్ లెక్క చేయడం లేదు. అమెరికా అండతో రెచ్చిపోతోంది. పలస్తీనా, లెబనాన్, సిరియా, ఇరాన్పై దాడులను ముమ్మరం చేసింది. కాల్పుల విరమణకు గళం వినిపిస్తూనే ఇజ్రాయిల్కు ఆయుధాలను అమెరికా, ఫ్రాన్స్తో పాటు ఐరోపా దేశాలు సమకూరుస్తున్నాయి. పాలస్తీనియన్ల నిర్మూలన... నిరంకుశ రాజ్య స్థాపనకు ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు చర్యలను వేగవంతం చేస్తున్నారు. గ్రేటర్ ఇజ్రాయిల్ స్థాపనే ధ్యేయంగా ముందుకెళుతున్నారు. ఇందులో భాగంగానే లెబనాన్లో హెజ్బుల్లా సభ్యుల పేజర్ల పేల్చివేతకు పూనుకున్నారు. ఈ దాడిలో తొమ్మిది మంది చనిపోగా, వీరిలో ముగ్గురు పిల్లలు ఉన్నారు. మరో 2,800 మందికి గాయాలయ్యాయి. గాజాలో ఇజ్రాయిల్ దురాక్రమణ మొదలైన రోజు నుంచి యూద దేశాన్ని అరికట్టడానికి దక్షిణ లెబనాన్ నుంచి హెజ్బుల్లా ప్రయత్నిస్తోంది. ఇజ్రాయిల్ సరిహద్దుపై దాడులు చేస్తోంది. ఈ రెండు వర్గాల మధ్య ఘర్షణ దాదాపు అర్థశతాబ్దంగా సాగుతోంది. లెబనాన్లో ఆశ్రయం పొందిన పలస్తీనియన్లపై 1982లో ఇజ్రాయిల్ దాడి చేసింది. లెబనాన్ భూభాగాన్ని ఆక్రమించుకొని అంతర్యుద్ధాన్ని ప్రారంభించింది. ఇజ్రాయిల్కు అమెరికా అండగా నిలుస్తుండటం, సైనిక, ఆయుధ సాయం

-4లో

జగన్ పాలనలో సాగునీటి రంగం నిర్వీర్యం

నాలుగేళ్లలో కేవలం 22శాతం మాత్రమే పనుల నిర్మాణం- సాగునీటిపై ప్రశ్నించినందుకే అంగళ్లలో తమపై దాడులు

కాలేటివాగు నిర్మాణం పూర్తయ్యేందుకు కృషి: ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: మాజీ ముఖ్యమంత్రి జగన్ పాలనలో సాగునీటి రంగం పూర్తిగా నిర్వీర్యమైందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్‌రెడ్డి ధ్వజమెత్తారు. పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం పరిధిలోని కాలేటివాగు ప్రాజెక్టును సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలేరు నగరి సుజల స్రవంతి ద్వారా తంబళ్లపల్లె వరకు హంద్రీనీవా పథకాల ద్వారా కృష్ణాజలాలను తీసుకెళ్లేందుకు 1.2 టీఎంసీల కాలేటివాగు రిజర్వాయర్ నిర్మాణం చేపట్టారన్నారు. వీటికి రూ.5.36కోట్లతో టెంటర్లు కూడా పూర్తయ్యాయన్నారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో కేవలం 22శాతం మాత్రమే పనులు జరిగాయన్నారు. వేంపల్లి మండలం పాముటూరు నుంచి కొంత గ్రావిటీ, కొంత ఎత్తిపోతల పథకం మరికొంత టెన్నల్ ద్వారా కృష్ణాజలాలను తీసుకెళ్లేందుకు కాలేటివాగు ఉపయోగపడుతుం దన్నారు. తంబళ్లపల్లె, చిత్తూరు జిల్లాలకు కృష్ణాజలాలు వెళతాయి. ఇందులో పులివెందుల నియోజకవర్గం కాలేటివాగు నిర్మాణానికి సంబంధించి రూ.1590కోట్లలో పనులు చేపట్టారన్నారు. ఈ నాలుగేళ్ల పాలనలో రూ.510కోట్ల పనులు మాత్రమే జరిగాయన్నారు. ముఖ్యమంత్రి పులివెందుల నియోజకవర్గంలోని చక్రాయపేట మండలం కరువుపీడిత ప్రాంతమన్నారు. ఇప్పటికీ అనేక గ్రామాలల్లో తాగునీటి సమస్య ఉందన్నారు.కాలేటివాగు

-4లో

పిడుగుపాటుకు ఇద్దరు వ్యవసాయ కూలీలు మృతి

- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి మండిపల్లి
- బాదిత కుటుంబాలను ఆదుకుంటామని భరోసా

విశాలాంధ్ర-సంబేపల్లి : అన్నమయ్య జిల్లా, సంబేపల్లి మండలం, శెట్టిపల్లి గ్రామానికి చెందిన పలువురు వ్యవసా య కూలీలు ఎస్. సోమవరం గ్రామంలో గుది సిద్దయ్య పొలంలో టమోటా పండ్లు కోయుటకు కూలి పనులకు వెళ్లడం జరిగింది. కాగా సోమవారం మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో భారీవీదురు గాలులతో ఉరుము లు, మెరుపులతో కూడిన వర్షం పడుతూ.... ఎస్. సోమవరం గ్రామంలో పిడుగు పడడం జరిగింది. ఈ పిడుగుపాటుకు కూలి పనులకు వెళ్లిన దిగువ హరిజనవాడకు చెందిన శెట్టిపల్లి మల్లీశ్వరమ్మ (43),

-4లో

ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం :తహశీల్దారు

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : మండలంలోని ప్రజా సమస్యలు పరిష్కరించడమే రెవిన్యూ లక్ష్యం అని తహశీల్దార్ ఎస్ మహబూబ్ చాంద్ పేర్కొన్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందరేగా ఆమె మాట్లాడుతూ బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో రెవిన్యూ పరిధిలో సమగ్రంగా విచారించి త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు.అయా పంచాయితీల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత విఆర్ఓ లకు పంపించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ప్రజల నుండి తహశీల్దార్ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖా ముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు.మండలంలోని ఫ్రీహోల్డ్ భూములపై సమగ్ర విచారణ కొనసాగుతుందన్నారు.భూ ఆక్రమణలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించామన్నారు. అప్పజెప్పిన పనిని సకాలంలో పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఎన్ఫోర్స్మెంట్ డిటి రెడ్డిప్రసాద్,రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ మానస, ఆర్ఐ లక్ష్మిదేవి,సర్వేయర్ కర్నాటి సుదర్శన్, సీనియర్ అసిస్టెంట్ మల్లిఖార్జున రెడ్డి,విఆర్ఓ లు, విఆర్ఏ లు, రెవిన్యూ స్టాఫ్, ఫిర్యాదు దారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ నాగలీలా ప్లైవుడ్ ప్రారంభం

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: పట్టణంలోని తిమ్మయ్య కాలనీ లో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ నాగలీలా ప్లైవుడ్ హార్డ్వేర్ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సీఎం సురేష్ నాయుడు, టీడీపీ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మెన్ వీఎస్ ముక్తియార్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అనిల్కుమార్, టీడీపీ నాయకులు లక్ష్మిరెడ్డి, మునివర, వద్ది బాలుడు, ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ షాపు యజమానులు సోమ తిరుమలయ్య, నాని, సాయి, సోమ వినయ్లు పాల్గొన్నారు.

...ఆలోచనలు, సలహాలు స్వాగతిస్తున్నాం: కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి) క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజల ఆలోచనలు, సూచనలు, సలహాలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో మన జిల్లా నుంచి ఇప్పటికే వివిధ వర్గాలకు చెందిన దాదాపు 1.11 లక్షల మంది తమ ఆలోచనలు పంచుకున్నారు. అనంతరం జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకట పెద్దయ్య పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళిక ప్రధాన ఉద్దేశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఎఫ్ఓ వివేక్, సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నైదియాదేవి, ఆర్డిఓ రంగస్వామి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రైతులు, గ్రూపులు, స్వచ్ఛంధ సంస్థలు, వివిధ వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతులకు రెండో విడత సబ్సిడీ ఉలవలు పంపిణీ

విశాలాంధ్ర-సంబేపల్లి : సంబేపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రైతులకు ఇప్పటికే మొదటి విడతలో దాదాపుగా 472 క్వింటాల్ లు సబ్సిడీ ఉలవలు పంపిణీ చేయడం జరిగింది, ప్రభుత్వము రైతుల సంక్షేమం కోసం అధిక దిగుబడి కోసం ఉలవరైతులకు 80% సబ్సిడీతో ఉలవలు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి బి.కిషోర్ నాయక్ సోమవారం మీడియాకు తెలిపారు వారు ఈ సందరేగా మాట్లడుతూ మండల వ్యాప్తంగా రెండో విడతలో మరో 150 క్వింటాల్ ఉలవలు పంపిణీ కార్యక్రమం రిజిస్ట్రేషన్ ఇప్పటికే మొదలు పెట్టడం జరిగిందని మంగళవారం మరియు బుధవారం నుండి అన్ని గ్రామాల్లో అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద పంపిణీ కార్యక్రమం మొదలు అవుతుంది అన్నారు ఉలవపంట సాగు చేసే రైతులు మాత్రమే ఈ విత్తనాన్ని తీసుకెళ్లాలని రైతులు ఈ సబ్సిడీ విత్తనాలను దుర్వినియోగం చేయకూడదని వారు తెలిపారు, ప్రతి రైతు 174 రూపాయలు మాత్రమే చెల్లించి పది కిలోలు బస్తాను తీసుకెల్చచ్చు అని వారు పేర్కొన్నారు.

ట్రెజరీలో చోరీకి పాల్పడిన అటెండర్ అరెస్టు : డి.ఎస్పీ సుధాకర్

విశాలాంధ్ర – రాజంపేట: రాజంపేట డివిజన్ ట్రెజరీ ఆఫీసులో అటెండర్ గా పనిచేస్తూ చోరీకి పాల్పడిన వెంకాల విష్ణువర్ధన్ రెడ్డిని (32) అరెస్టు చేసినట్లు రాజంపేట డి.ఎస్పీ సుధాకర్ తెలిపారు. సోమవారం అర్బన్ పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్పీ మాట్లాడుతూ విష్ణువర్ధన్ రెడ్డిని సబ్ ట్రెజరీ ఆఫీసర్ పి రమేష్ రెడ్డి, సీనియర్ అకౌంటెంట్ సాదక్ బాషలు అవమానకరంగా తక్కువ చేసి మాట్లాడుతుండడంతో మనస్తాపం చెందారన్నారు. తనను మనస్తాపానికి గురి చేస్తున్న రమేష్ రెడ్డిని ఎలాగైనా ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశ్యంతో స్ట్రాంగ్ రూములో వున్న ఏదైనా వస్తువులు దొంగలిస్తే ఎస్.టి.ఓ పై చర్యలు వుంటాయని భావించా రన్నారు. ఇందులో భాగంగా గత నెల 13వ తేదీన మధ్యాహ్నం సమయంలో ఎస్.టి.ఓ, ఏ.టి.ఓ లు స్ట్రాంగ్ రూమ్ తాళాలు తెరిచి వున్న సమయంలో స్ట్రాంగ్ రూమ్ లోకి వెళ్లి చెక్క బీరువాలో వున్న రూ.12 వేలు నగదు, సీల్ చేసి అట్టపెట్టెలో వున్న 20.800 గ్రాముల బంగారు నాణేములను చోరీ చేసి ఇంట్లో దాచుకు న్నారన్నారు. గత నెల 21వ తేదీన ఓబులవారిపల్లె పోలీసులు వారి వద్ద దాచిన రూ.12 వేలు తిరిగి ఇవ్వమని సీనియర్ అకౌంటెంట్ సాదక్ బాష ను అడగడంతో దొంగతనం విషయం బయట పడిందన్నారు. ఈ విషయమై జిల్లా ట్రెజరీ మరియు అకౌంట్స్ ఆఫీసర్ సయ్యద్ మహబూబ్ సెప్టెంబరు 30వ తేదీన అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామన్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు తన ఆధ్వర్యంలో సి.ఐ కె యల్లమరాజు, ఎస్.ఐలు వి నాగేశ్వరరావు, వి.ఎల్ ప్రసాద్ రెడ్డిలు తమ సిబ్బందితో ఒక టీంగా ఏర్పాటు చేసి డ్యూటీకి గైర్హాజరు అవుతున్న అనుమానాస్పద ముద్దాయి అయిన అటెండర్ విష్ణువర్ధన్ రెడ్డి పై నిఘా వుంచి సోమవారం ఉదయం 8 గంటల సమయంలో రాజంపేట పట్టణంలోని కొత్త బస్టాండు వద్ద వున్న కడప -రాజంపేట మెయిన్ రోడ్డు పైన అరెస్టు చేశామన్నారు. కడప నగరం ఎర్రముక్కపల్లెలో నివాసం వుంటున్న విష?వర్ధన్ రెడ్డి ఇంట్లో చోరీకి పాల్పడిన 78 ఓల్డ్ కాయిన్స్, ఒక జత పోగులు (చెవి రింగులు), రెండు కొక్కిలు, డైమండ్ షఫర్ స్పార్స్ 9, మొగ్రగుండ్లు 4, మొత్తం బరువు 20.800 గ్రాములు అన్నారు. అలాగే రూ.12 వేలు తన స్వంత ఖర్చుకు వాడుకున్నట్లు విచారణలో అంగీకరించారన్నారు. ఈ కేసును త్వరితగతిన చేధించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారన్నారు.

సివిల్ సప్లయిస్ హమాలీలకు కూలి రేట్లు జీఓ విడుదల చేయాలి

విశాలాంధ్ర-రాయచోటి : జిల్లాలో సివిల్ సప్లయి స్ హమాలీలకు కూలి రేట్లు జీఓ విడుదల చేసి ప్రతి నెలా మొదటి వారంలోనే జీతాలు చెల్లిం చాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబ శివ డిమాండ్ చేశారు. సివిల్ సప్లయిస్ హమాలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన తెలిపి అనంతరం జాయింట్ కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా సాంబశివ మాట్లాడుతూ హమాలీలకు 2024 జనవరి నెలలోనే కూలి రెట్లు అగ్రిమెంట్ జీఓ ఇవ్వాల్సి ఉండగా పది నెలల కావస్తున్నా నేటికీ కూలి రెట్లు అగ్రిమెంట్ జీఓ సివిల్ సప్లయిస్ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదని ఆరోపించారు. హమాలీలకు మొదటి వారంలోనే జీతాలు చెల్లించాలని, నాలుగవ తరగతి ఉద్యోగు లు గా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు టివిల్ వెంకటేష్, మురళి, సివిల్ సప్లయిస్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు క్రిష్ణయ్య, ఆయూబ్ బాషా, వీరాంజినేయులు, జిల్లాలోని సివిల్ సప్లయిస్ హమాలీలు పాల్గొన్నారు.

మెయిళ్ళ వెంకటసుబ్బారెడ్డిపై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్కు ఫిర్యాదు చేసిన గ్రామ ప్రజలు

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప జిల్లా, కమలాపురం మండలం పొడదుర్తి గ్రామ పంచాయితీ గ్రామ పొలంలోని సర్వే నెంబరు 101-2 విస్తీర్ణం య. 15.90 సెంట్లు భూమి ప్రభుత్వ రికార్డుల మేరకు గ్రామ కంఠంగా వున్నది. అయితే మా గ్రామ కాపురస్తుడైన మెయిళ్ళ వెంకట సుబ్బారెడ్డి తండ్రి సుబ్బారెడ్డి అను అతను ఆ సర్వే నెంబరులోని సుమారు ఐదు యకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని చుట్టూ కంచె వేసి మా దళితులకు సంబందించిన సుమారు 50 గోరీలను తవ్వివేసినా డు. అలా తవ్వడం వలన వంక నీరు మొత్తంమా ఊరి మీదకు వస్తున్నది. ఈ విషయమై మేము అతనిని ప్రశ్నించగా మీకు కావాలంటే 10 సెంట్లు స్థలం ప్రక్కన ఇస్తాను అంటున్నాడు. అందుకు మేము ఒప్పుకోకపోతే అప్పుడు సదరు మెయిళ్ళ సుబ్బారెడ్డి కులం పేరుతో మమ్ములను తీవ్రపజాలంతో దూషించినాడు. అప్పుడు ఈ విషయమై మేము అందరమూ కమలా పురం రెవిన్యూ తహశిల్దారు వద్ద విన్నవించు కోవడమైనది. సదరు ప్రభుత్వ భూమికి సూచిక ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించినాము. అయితే అప్పుడు తహశిల్దారు గారు వారికి ప్రభుత్వము అండ వున్నది, మీరు సర్దుకొని పొండి అని ఉచిత సలహా ఇచ్చి మమ్ములను పంపించివేసినారు.కావున దొరవారు దీనిమీద సమగ్ర విచారణ జరిపించి పై కనపరచిన సర్వే నెంబరు ప్రభుత్వ భూమిలో ఉన్న కంచెను తొలగించి ప్రభుత్వ భూమి వద్ద సూచికను ఏర్పాటు చేసి దొరవారు మా దళితులకు న్యాయము అని సోమవారము స్థానిక కలెక్టరేట్లోని ప్రజావేదికలో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ కు ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో అలిజన నరసింహారెడ్డి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

మోహిని దేవి అలంకారంలో కన్యకా పరమేశ్వరి

విశాలాంధ్ర– రామాపురం : మండలంలోని నీలకంఠపేట సమీపంలో శరన్నవరాత్రి దసరా ఉత్సవాలలో భాగంగా సోమవారం మోహిని దేవి అలంకారంలో కన్యకాపరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో అర్చకులు పూజలు అభిషేకాలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పార్వతి దేవి అలంకరణలో దర్గా మాతాజీ మండలంలోని దర్బార్ సాయినగర్ లోని అనంత ఆశ్రమంలో సోమవారం బిల్వ వృక్ష నివాసి దేవిగా దర్గా మాతాజీ భక్తులకు దర్శనమిచ్చారు మాతాజీకి అభిషేకాలు తీర్థ ప్రసాదాలు శ్రీ చక్ర పూజ లు చేశారు.

శనగ విత్తనాల పంపిణీ ప్రారంభం

విశాలాంధ్ర – వల్లూరు : వల్లూరు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో శనగ విత్తన పంపిణీ కార్యక్రమం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిని సాయి జ్యోతి తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శనగలు క్వింటా పూర్తి ధర 9400 రూ. ప్రభుత్వ రాయతీకింట ధర 2350 రూపాయలు 25 శాతం రాయితీ రైతు వాటా కుంట ధర 7050 రూపా యలుగా ధరను నిర్ణయించడం జరిగిందని తెలియజేశారు. శనిగలు కావాల్సిన రైతులు మీ పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో సంప్రదించి పట్టాదారు భూమి పాస్బుక్, ఆధార్ కార్డు ,మొబైల్ ఫోన్ తీసుకువెళ్లి బయో మెట్రిక్ ద్వారా సెనగల విత్తనాల రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఎకరాకు 20 కేజీల బస్తాలు రెండు చొప్పున గరిష్టంగా ఐదు ఎకరాల వరకు ప్రతి బస్తాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వల్లూరు మండలానికి 2393 క్వింటాల శనగలు మంజూరైన అన్నారు.

మెడికల్ అండ్ హెల్త్ ఆర్డికి అభినందనలు...

విశాలాంధ్ర -కడప : వైద్య ఆరోగ్యశాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రామ గిడ్డయ్యను మెడికల్ కాలేజ్ లో పనిచేసే ఆఫీస్ సూపరింటెండెంట్ సల్లాపురం రామచంద్రన్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల అభ్యున్నతికి న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర- రాయచోటి : మూడు నెలల గడుస్తున్నా ఇంత వరకు తమ జీతాల పట్ల ఏ స్పందన లేదని, అలాగే గత సమ్మె కాలంలో 22 రోజుల జీతాన్ని కూడా ఇవ్వకుండా తమ వైపు చిన్నచూపు చూసే సమగ్ర శిక్ష అభియాన్ అధికారులు వెంటనే తమకు జీతాలు మంజూరు చేయాలని సమగ్ర శిక్ష అభియాన్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు మురళీమోహన్‌రాజు అన్నారు. సోమవారం ఆయన యూనియన్ సభ్యులతో సిఐటియు నాయకులతో కలిసి స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యాశాఖలోకి రోలు ప్లే చేసేది మేమే అయినా తమ వైపు చిన్నచూపు చూస్తున్నారని, ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న తమకు మాత్రం నెలల తరబడి జీతాలు ఇవ్వకుండా మోరాయిస్తున్నారన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్‌లో ఏ కార్మికునికి అన్యాయం జరిగినా తాము ముందుండి అధికారులు ప్రశ్నించడమే కాకుండా వారికి న్యాయం జరిగే వరకూ పోరాడతామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకుడు శ్రీనివాసులు, సమగ్ర శిక్ష అభియాన్ ఉపాధ్యక్షులు వెంకటరమణ, కార్యదర్శి అలి హుసేన్, సభ్యులు ప్రదీప్, గుప్త, నరేంద్ర రాజు, పాల్గొన్నారు.

వల్లూరు ఎంపీడీవోగా రఘురాం...

విశాలాంధ్ర - వల్లూరు : వల్లూరు ఎంపీడీవో గా సోమ వారం జి.వి రఘు రాం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవోను పిటిపిఆర్డి, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు భూకేతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అధికారులతో కలిసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. విధుల్లో అందరూ పారదర్శకంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓఆర్డి ప్రసాద్,మురళీకృష్ణ ,దావూద్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్‌ను పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర- వేంపల్లి: వేంపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న రైతు బజార్ గురించి పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవా లని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. కడప కలెక్టరేట్‌లో సోమవారం ఆయన ప్రజావేదిక పరిష్కార వేదికలో సంయుక్త అధికారి అదితిసింగ్‌ను కలిసి ఆ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంపల్లె పొరుగున ఉన్న మండలాల రైతులకు వారి వ్యవసాయ ఉత్పత్తుల ను క్రయ, విక్రయాలు సాగించేందుకు ఇక్కడ కోటి రూ.20లక్షలతో రైతు బజార్‌ను ఏర్పాటు చేశారన్నారు. కానీ ఇక్కడి అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతు బజార్ వినియోగానికి నోచుకోలేదన్నారు. రైతుల వినియోగదారుల అవసరాలను గుర్తించిన జేసీ వెంటనే రైతు బజార్‌ను తెరిపించాలని గత నెల 19వ తేదీన ఆదేశాలు ఇచ్చారన్నారు.కానీ జేసీ ఆదేశాలను అధికారులు బేఖాతరు చేశారన్నారు. ఇంత వరకు అధికారులు రైతు బజార్ ఓపెన్ కాకపోవడం అధికారుల నిర్లక్ష్యమే కారణమన్నారు. రైతు బజార్ ప్రారంభించాలని తమ విన్నపానికి జేసీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. జేసికి వినతపత్రం అందజేసిన వారిలో ఐజెపి నేషనల్ కౌన్సిల్ మెంబరు రామచంద్రారెడ్డి, కార్యదర్శి లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

బదిలీపై వెళ్లిన వారికి సన్మానం

ఈఓపిఆర్డిగా రంగయ్య బాధ్యతలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలం లోని విస్తరణ అధికారి ఈవోపీ ఆర్డి, జాన్ కెనాడి పంచాయతీ కార్యదర్శులకు ఘనంగా సన్మానం చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ సీఈవో అనుమతితో బదిలీపై వెళ్లిన బ్రహ్మంగారి మఠం నుండి బి కోడూరు బదిలీ అయి పోయిన ఈవోపీఆర్డి జాన్ కెనాడి, పంచాయతీ కార్యదర్శుల వెంకటరమణ, శ్రీనివాసులు బి కోడూరుకు బదిలీ కావడంతో వారికి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి పర్యవేక్షణలో మల్లికార్జున సిబ్బంది కలిసి బదిలీ వెళ్ళిన వారికి సన్మానం చేపట్టారు. వారు మాట్లాడుతూ బదిలీలు తప్పనిసరిగా ఉంటాయని అందులో భాగంగానే మఠం మండలంలో పనిచేసే బదిలీపై పక్కనలానికి వెళ్లారని వారు చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా , విస్తరణ అధికారి ఈవోపీఆర్డి, జాన్ కెనాడి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానాన్ని ఒంటిమిట్ట మండలం నుండి బ్రహ్మంగారి మండలానికి రంగయ్యను, విస్తరణ అధికారి ఈవోపీఆర్డి సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఏర్పాట్లు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని తోట్లపల్లి సోమిరెడ్డి పల్లె మద్దిరెడ్డిపల్లి, పలు గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీలు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్య మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర ఎమ్మార్పీఎస్, కార్యనివాకుల రామకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మండల నాయకులు తో కలిసి కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందరర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాలతో జిల్లాల నుండి నియోజకవర్గ మండలాల కమిటీ నుండి గ్రామీణ కమిటీ వరకు యువజన విద్య మహిళా కమిటీలు అందర్నీ కలుపుకొని కమిటీలను కమిటీల ను ఏర్పాటు చేయడం జరిగిందని జరగబోయే రోజుల్లో అన్ని కమిటీలను బలోపేతం చేసి యువత విద్యావంతులు మేధావులను కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందులో భాగంగా గ్రామాలలో తిరిగి కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నారాయణ, రవికుమార్ సుభాష్, మండల అధ్యక్షులు జ్ఞానేశ్వరరావు, ప్రకాష్ ఓబయ్య రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యంకాదు: వేలూరు

విశాలాంధ్ర- పులివెందుల: దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యంకాదని పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమ వారం ఆయన మాట్లాడుతూ ఒకవ దేశం, ఒకే ఎన్నికలను ప్రతిపాదిస్తున్న కేంద్రంలోని బిజెపి సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై ఆయన విరుచుకుపడ్డారు. రాజ్యాంగం ప్రకారం ఇది ఆచరణ సాధ్యంకాదని ఇందు కోసం కనీసం ఐదు రాజ్యాంగ సవరణలు అవసరమని తెలిపారు. రాజ్యాం సవరణలు చేసేందుకు అవసరమైన సంఖ్యాబలం లోక్‌సభలో కానీ రాజ్యసభలో కాని ప్రధాని మోదీకి లేదన్నారు. రచు ఎన్నికలు జరుగు తుండట వల్లదేశ ప్రగతికి ఇది అవరోధాలు కలిగిస్తోందన్నారు.ఈ డైళ్లే పదవీకాలంలో ప్రధాని ఈ ప్రతిదనలు ఆచరణ సాధ్యం చేయలరా అని ప్రశ్నించారు. ప్రస్తుత రాజ్యాం గం ప్రకారం ఒకేదేశం ఒకే ఎన్నికల సాధ్యం కానేకావని తెలిపారు. ఇప్పటికైనా జమిలి ఎన్నికల మాటను ప్రధాని పునసమీక్షించు కోవాలని ఆయన వెల్లడించారు.

హోరేబు ప్రార్థన మందిరంలో..

కానుకలపై విచారణ చేపట్టాలి

- పట్టణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసిన క్రైస్తవ సోదరులు, సోదరీమణులు
- దౌర్జన్యంగా వ్యవహరిస్తున్న సంఘ పెద్దపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట పట్టణ కేంద్రంలోని ఎగువగడ్డ వీధిలో ఉన్నటువంటి హోరేబు ప్రార్థన మందిరంలో గత కొంతకాలంగా సంఘ పెద్దగా ఉన్నటువంటి జయరాజ్ (జాన్) దౌర్జన్యంగా వ్యవహరిస్తూ, దేవునికి అర్పించిన కానుకులను ఇష్టారాజ్యంగా ఖర్చు పెడుతున్న కానుకల వివరాలపై విచారణ చేపట్టాలని కోరుతూ ఆదివారం రాత్రి హోరేబు ప్రార్థన మందిరంలో పాత్రికేయులకు తెలియజేశారు. ఈ సందరర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సంఘంలో పెద్దగా ఉన్నటువంటి జయరాజ్ (జాన్) అనే వ్యక్తి సంఘంలో ఎవరిని సంప్రదించకుండా తనకు నచ్చిన వారిని పెద్దలుగా ఎన్నుకొని హైదరాబాద్ కు వెళ్లి వీరాచారి అనే వ్యక్తి ద్వారా సంఘ పెద్దగా లెటర్ తెచ్చుకొని వారితో పాటు మరి కొంతమందికి తెచ్చుకొని ఇక్కడ అజమాయిషి చేస్తూ, బైబిల్ ప్రకారం సంఘంలో ఉన్న మేము నీతి గల వారిని, భక్తి గల వారిని, చుట్టుపక్కల మంచి సాక్ష్యం గల వారిని పెద్దలుగా ఎన్నుకునే అవకాశం మాకు ఉందన్నారు. అయితే జయరాజ్ అనే వ్యక్తి బైబిల్ యొక్క నియమాలను పాటించకుండా తన ఇష్టానుసారంగా తనకు నచ్చిన వాళ్లను తీసుకువెళ్లి పెద్దలుగా నియమించుకుంటున్నారు. దీనిపై ప్రశ్నించిన పెద్దలను మీకు సమాధానం చెప్పవలసిన అవసరం లేదని, వీరాచారాన్ని వ్యక్తి హైదరాబాద్ నుండి పర్మిషన్ ఇచ్చారని మీరెవరు మాట్లాడకూడదని, మమ్మల్ని అందరినీ గత కొన్ని సంవత్సరాలుగా అజమాయిసి చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో సంఘ సభ్యులమంతా కష్టం చేసి సంపాదించిన ధనాన్ని దేవుని పట్ల మాకున్న ప్రేమతో కానుకులను అర్పించడం జరుగుతుందన్నారు. సంఘంలో ఉన్నటువంటి సభ్యులమంతా మేము వేస్తున్న కానుకలను తన ఆధీనంలో పెట్టుకొని ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెడుతున్నారన్నారు. సంఘ సభ్యులమైన మేము కూడా కలిసి పనిచేస్తామని చెబితే నేను విలేకరి అంటూ భయపెడుతూ, మేము ఏమైనా అడిగితే వెంటనే పోలీసు వారిని తీసుకొచ్చి వారిని మా మధ్యలో పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూ, సంఘాన్ని అంతా భయపెడుతూ పోలీసుల మధ్యలో పరిచర్య చేయడం జరుగుతుందన్నారు. సంఘంలో జరుగుతున్న ఈ విషయాన్ని గత నెల 29వ తేదీన పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఎస్సైని కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈనెల 1వ తేదీన జయరాజ్ అనే వ్యక్తి సిఐ దగ్గరికి వెళ్లి మా మీదనే కంప్లైంట్ ఇచ్చి మేమే దౌర్జన్యం చేస్తున్నామని చెప్పారన్నారు. సంఘ సభ్యులైన మేము పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి మేమే గత నెల 29వ తేదీన ఫిర్యాదు చేశామని చెప్పడం జరిగిందన్నారు. జయరాజ్ అనే వ్యక్తిని సిఐ ఫోన్ చేసి పిలిపించి లోపే డీఎస్పీ వద్దకు వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వెంటనే సంఘంలో ఉన్నటువంటి సభ్యులమంతా డిఎస్పీ గారిని వెళ్లి కలవడం జరిగింది అన్నారు. డి.ఎస్.పి కూడా సానుకూలంగా స్పందించి ఇద్దరిని మళ్లీ పిలిపించి మాట్లాడతామని చెప్పడం జరిగింది అన్నారు. సంఘ సభ్యులమైన మేము విన్నవించుకోవడం ఏమిటంటే సంఘాన్ని మేము కలిసి కట్టుకోవడం జరిగిందని, మేమందరం మా సొంత సంపాదనతో, ఎవరి మీద ఆధారపడకుండా,ఎక్కడి నుండి మాకు వచ్చే ధనం లేదని, మా కష్టార్జితంతో సంఘాన్ని కట్టుకోవడం జరిగిందని, అయితే మేము సంపాదించుకుని, మేము వేసిన కానుకలను అతను స్వాధీనం చేసుకొని, అజమాయిసి చేస్తూ ఎవరికి లెక్క చెప్పకుండా, సమాధానం చెప్పలేదన్నారు. అతనికంటే వయసులో పెద్దవారైనా అందరూ కలిసి కానుకలను లెక్కపెడదాం అని చెబితే వారి మాటలను లెక్కచేయకుండా కానుకల డబ్బాను లోపలికి తీసుకువెళ్లి తాళం వేయడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని సంఘ సభ్యులమైన మేము అడిగినందుకు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. ఈ విషయాన్ని వెంటనే హైదరాబాదులో, కడపలో ఉన్నటువంటి సంఘ పెద్దలకు వివరించడం జరిగింది అన్నారు. ఈ విషయమై గత నాలుగు సంవత్సరాలుగా పోరాటం చేస్తూనే చేస్తూనే ఉన్నామని ఏ ఒక్కరు స్పందించలేదన్నారు. దయచేసి మా సంఘంలో ఉన్నటువంటి సమస్యను వీలైనంతవరకు త్వరగా పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. ఈ సంఘంలో బైబిల్ ప్రకారం ఏడు మందిని నియమించాలని మాకు బైబిల్ చెప్పిందని, ఈ వాక్యానుసారంగా ఏడు మంది పెద్దలను కోరుకోవడం జరుగుతుందన్నారు. అందులో ఎవరెవరు సంఘ పెద్దగా ఉంటారో పెద్దలే నిర?యించండి అన్నారు. ఈ సమావేశంలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

విశాలాంధ్ర-రాయచోటి : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధించి ఎప్పటికప్పుడు అర్జీదారుల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం -పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారంపై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి సమస్యను, ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్‌ను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తుందని కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను వంద శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ రావు, ఆర్డీఓ రంగస్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గాయత్రీదేవి అలంకారంలో శ్రీ ఉమాదేవి అమ్మవారు

విశాలాంధ్ర-రాయచోటి : దసరా శరన్నవ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు రాయచోటి పట్టణం యస్ యాన్ కాలని చెక్ పోస్ట్ శివనంది సర్కిల్ వెలిసిన శ్రీ ఉమా మహేశ్వర ఆలయంలో శ్రీ ఉమాదేవి గాయత్రీదేవి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఆలయం లో ప్రధాన అర్చకులు నటరాజ స్వామి అధ్వర్యంలో ఉదయం పూజ జపాదయ: తీర్థ ప్రసాద వినియోగం. శరన్నవ రాత్రుల్లో భక్తులు అత్యంత భక్తి, నిష్టలతో అమ్మవారిని దర్శించుకొం టున్నా రు. రోజుకొక అలంకరణతో అమ్మవారికి ఇష్టమైన పుష్పా లతో పాటు నైవేద్యాలు చెల్లిస్తూ మొక్కులు చెల్లించు కొంటున్నారు. అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులకు. ఎటువంటి అసౌకర్యాలు లేకుండా అన్ని రకాల వసతి ఏర్పాట్లు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు.ప్రతి రోజూ రాత్రి కుంకుమార్చన పూజలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.

.. వ్యవసాయకూలీలు మృతి

(మొదటి పేజీ తరువాయి) శెట్టిపల్లి శంకరమ్మ (40) ఈ ఇద్దరు అక్కడికక్కడే చనిపోగా శెట్టిపల్లె కార్తీక్, శెట్టిపల్లె రెడ్డమ్మ, శెట్టిపల్లె మంగమ్మ, శెట్టిపల్లి జయమ్మ, శెట్టిపల్లె అమర్నాథ్ ఈ ఐదు మందికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందజేయడం జరుగుతోంది. ఈ ఘటనపై ఆరా తీసిన రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,పిడుగుపాటుతో మరణించిన కుటుంబ సభ్యులను, గాయపడిన వారిని అన్ని విధాల ఆదుకుం టామని మంత్రివర్యులు విజయవాడ తమ క్యాంపు కార్యాలయం నుంచి మృతుల కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి బాధితులకు భరోసానిచ్చారు.

లింగనిర్ధారణ చట్టం ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-రాయచోటి : జిల్లాలోని స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ చట్టం ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కొండయ్య హెచ్చరించారు.. అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి ఆధ్వర్యం లో సోమవారం కె. రామాపురం, పట్టణ ఆరోగ్య కేంద్రం రాయచోటి నందు ప్రైవేటు, ప్రభుత్వ స్కానింగ్ సెంటర్స్ నిర్వాహణదారులకు సైన్సిటైజేషన్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి స్కాన్ సెంటర్ నిబంధనలు మేరకు జిల్లా అథారిటీ వద్ద తప్పకుండా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ఏదైనా మార్పు చేయాల్సి వస్తే అడ్రస్, ఎంప్లాయిస్ చేంజ్ యాజమాన్యం కచ్చితంగా జిల్లా అథారిటీకి తెలిపి అనుమతి తీసుకోవాలి, అలా కాని పక్షంలో ఆ సెంటర్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించబడవు అనే ప్రచార సామాగ్రి ఫ్లెక్సీలు బాగా కనిపించేలా డిస్ప్లే చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో గర్భంలో ఉన్నది ఆడ మగ బిడ్డ అనే లింగ నిర్ధారణ చేసి చెప్పకూడదని, అలాగే చేసిన యెడల జరిమానా, జైలు శిక్షతో పాటు రిజిస్ట్రేషన్ రద్దు అవుతుందని అన్నారు. జిల్లా ప్రోగ్రాం అధికారి, నేషనల్ హెల్త్ మిషన్ డాక్టర్ రియాజ్ బేగ్ మాట్లాడుతూ అన్ని స్కాన్ సెంటర్‌లు నిబంధుల మేరకు పని చేస్తే సెక్స్ రెషియో పెరిగి జిల్లాకు మంచి పేరారు వస్తుందని, ఇది మన అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటిలోఒని స్కాన్ సెంటర్ల యాజమాన్యం, హెల్త్ ఎడ్యుకేటర్స్ ఉషారాణి, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

...మారణహోమాన్ని ఆపాలి

(మొదటి పేజీ తరువాయి) అందిస్తుండటాన్ని నిరసిస్తూ శ్వేతసౌధం వద్ద ఆందోళన జరిగింది. న్యూయార్క్‌లోని టైమ్స్ స్క్వేర్ వద్ద పలస్తీనాకు గుర్తుగా కఫీయే స్కార్ఫ్ ధరించి నిరసనల్లో ప్రజలు పాల్గొన్నారు. 'గాజా, లెబనాన్ నిలద్రొక్కు కోగలవు. ప్రజలంతా మీ పక్షాన్నే ఉన్నారు' అన్న నినాదాలు మార్మోగాయి. ఇజ్రాయిలు తక్షణమే ఆయుధ సాయాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ బ్యానర్లను నిరసనకారులు ప్రదర్శించారు. బ్రిటన్... సెంట్రల్ లండన్లో 40వేల మందితో భారీ సముద్రంలో నౌకా రవాణా సంక్షోభంలో పడింది. పలస్తీనా (గాజా) పోరాటానికి అనుకూలంగా ఎర్ర సముద్ర రవాణాను జరగనివ్వమని యెమెన్ లో హౌతీ తిరుగుబాటు దాడులు ప్రకటించి అప్పుడప్పుడు క్షిపణులను నౌకలపై ప్రయోగించటంతో ఎర్ర సముద్రం- సూయిజ్ కాలువ, మధ్యధర సముద్రం రవాణా దెబ్బతిన్నది. ఇప్పటికే 50శాతం పైగా పడిపోయింది. ఇజ్రాయిల్ తాజాగా లెబనాన్పై జరిపిన దాడుల్లో వెయ్యి మందికిపైగా చనిపోయారు. తమ ప్రాణాలు కాపాడుకోవడం కోసం లక్షల మంది ఇళ్లు, వాకిళ్లు వదిలి వెళ్లిపోయారు. హెజ్బుల్లా అధినేత నస్రల్లాను సెప్టెంబరు 27న జరిపిన వైమానిక దాడుల్లో ఇజ్రాయిల్ హతమార్చింది. పలస్తీనాకు ఎవరు మద్దతు పలికినా వారిని వెంబడించి చంపటమే లక్ష్యంగా పెట్టుకొంది. నస్రల్లా మరణం ఇజ్రాయిల్ నాశనానికి దారి తీస్తుందని ఇరాన్ హెచ్చరించింది. హమాస్ అధ్యక్షుడు ఇస్మాయిల్ హనియేను 2024, జూలై 31న టెహ్రాన్లో ఇజ్రాయిల్ హతమార్చింది. ఇరాన్ అధ్యక్షుడిగా ఉన్న ఇబ్రహీం రైసీ, విదేశాంగ మంత్రి అమీర్ పాటు మరో ఏడుగురు హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. ఈ ఘటనకు ఇజ్రాయిల్ కారణమన్న ఆరోపణలు ఉన్నాయి. కీలక నేతలను చంపితే ఇజ్రాయిల్ వ్యతిరేక, పలస్తీనా అనుకూల ఉద్యమాన్ని అణగదొక్క గలమనేది యూద దేశం భావన, హమాస్, హెజ్బుల్లా, రివల్యూషనరీ గార్డ్సులకు ప్రతిఘటనగా 180 బాలిస్టిక్ క్షిపణులతో అక్టోబరు 1న ఇజ్రాయిల్ రాజధాని టెల్ అవీవ్పై ఇరాన్ దాడి చేసింది. ఈ దాడితో ఖంగుతిన్న ఇజ్రాయిల్.... తమ దేశ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని ఆదేశించింది. 15లక్షల మంది బిక్కుబిక్కుమంటూ గడిపారు. ఇరాన్పై ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయిల్ ప్రకటించినప్పుడు అమెరికా మద్దతు ప్రకటించింది. మాతో పాటు జీ7 దేశాలు ఇజ్రాయిల్కు అండగా నిలుస్తాయంటూ అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తెలిపారు అన్నారు. 1920 లో పాలస్తీనా భూభాగంలో తలదాచుకోవటానికి బెల్ఫోర్స్ రహస్య ఒప్పందంలో భాగంలో వచ్చిన ఇజ్రాయిల్ ఇప్పుడు పురాణ గాథల్లో ఉన్న అఖండ ఇజ్రాయిల్ కోసం తలదాచుకోవటానికి చోటునిచ్చిన పలస్తీనాతో పాటుగా, ఇరాన్, లెబనాన్, సిరియా, యెమెన్లపై దాడులకు దిగుతుంది. భయంకర మారణకాండను సృష్టిస్తుంది. ఈ పరిణామాలన్నీ అమెరికా దన్ను లేకుండా జరగటం లేదు. పశ్చిమాసియాలో ఉన్న సుమారు 50శాతం ముడి చమురుపై పెట్టుబడిదారీ వ్యవస్థకు శ్రద్ధే ఈ దురాక్రమణ, దాడులకు కారణం అన్నారు.

..సాగునీటి రంగం నిర్వీర్యం

(మొదటి పేజీ తరువాయి) నిర్మాణం పూర్తయితే సాగు,తాగునీటి సమస్య తీరిపోతుందన్నారు. ముఖ్యంగా కాలేటివాగు ద్వారా సుమారు 40 చెరువులకు నీరు అందించాల్సి ఉందన్నారు. ఈ పనుల పట్ల అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఏ నాడు శ్రద్ధ వహించిన దాఖలాలు లేవన్నారు. ప్రతి నెలా సాగునీటి రంగంపై సమీక్షిస్తున్నా పనులలో పురోగతి లేదన్నారు. కానీ ఏ ఒక్కరోజు కూడా మాజీ సీఎం జగన్ ఆలోచించలేదన్నారు. అంతేకాకుండా 7,8 ఎత్తిపోతల పథకాల నిర్మాణాలు చేపట్టాల్సి ఉందన్నారు. ఎంత సేపు పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జగన్ ఇరువురు స్వార్థప్రయోజనాలు ఆశించారే తప్ప రైతుల సంక్షేమం గురించి పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. 2020 డిసెంబరులో పనులు ప్రారంభిస్తే మూడున్నరేళ్ల కాల వ్యవధిలో కేవలం 22 శాతం మాత్రమే జరిగాయన్నారు. దీన్ని బట్టి చూస్తే అటు జగన్ ఇటు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలకు పులివెందుల నియోజకవర్గంలో రైతులపై ఏ మాత్రం ప్రేమ ఉందో స్పష్టమవుతోందన్నారు. ముఖ్యంగా కాలేటివాగు ప్రాజెక్టు పూర్తయితే బహుళ ప్రయోజనాలు సిద్ధిస్తాయన్నారు. కానీ జగన్ ప్రభుత్వం సాగునీటి రంగం పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధిలేదని తెలుస్తోందన్నారు. ప్రజలు ఇప్పటికైనా ఆలోచించాల్సి ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలోనే రైతులకు అన్ని విధాలా న్యాయం జరిగిందని చెప్పారు. గతంలో ప్రతిపక్ష నేతగా చంద్రబాబు సాగునీటి ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా తంబళ్లపల్లె నియోజకవర్గ పరిధిలోని నాయునిపల్లెకు వెళ్లామన్నారు.

అక్కడ సాగునీటి గురించి రైతులతో చంద్రబాబు సమావేశమయ్యారన్నారు. సాగునీటి రంగంలో వారి గుట్ట ఎక్కడ రట్టు అవుతుదోన్న అక్కసుతో అప్పట్లో అంగళ్ల వద్ద చంద్రబాబుపై వైసీపీ మూకలు రాళ్ల దాడులు చేశారన్నారు. ఆ సంఘటనలో చంద్రబాబుతో సహా వందలామంది టీడీపీ శ్రేణులపై అక్రమంగా కేసులు నమోదు చేసిన విషయాన్ని రామగోపాల్‌రెడ్డి గుర్తు చేశారు. సాగునీటి రంగాన్ని ఎందుకు నిర్లక్ష్యం వహించారో ప్రజలకు జగన్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసే విషయాన్ని తాము ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి తప్పక న్యాయం జరిగేలా చూస్తామని రామగోపాల్‌రెడ్డి వెల్లడించారు.

వైభవంగా పరిశుద్ధ జపమాలరాజ్ఞి దేవాలయ దశమ వార్షికోత్సవం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్లలో ఆర్‌సిఎం చర్చిలో 5, 6, 7 తేదీలలో పరిశుద్ధ జపమాల అజ్ఞ దేవాలయ దశమ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఏడవ తేదీ సోమవారం చర్చిలో కడప బిషప్ తండ్రిగారైన గాలి బాలి పూజా కార్యక్రమం నిర్వహించారు క్రీస్తు శకం 1933వ సంవత్సరం నెల్లూరు మేత్రాసన పీఠాధిపతులు మహా ఘనత వహించిన విలియం ఔటర్ పోరుమామిళ్ల విచారణ స్థాపించి పరిశుద్ధ జపమాల రాజ్ఞిగా అంకితం ఇచ్చారు. దూర ప్రాంతం నుండి భక్తులు అనేకులుగా ఈ పండుగలో పాల్గొని దేవుని ఆశీర్వాదములు పొందుట ఆనవాయితీ మరియు ప్రార్థన దీవెనల ద్వారా పోరుమామిళ్ల విచారణ విద్యా వైద్య సాంఘిక ఆధ్యాత్మిక రంగాలలో దినదిన ప్రవర్ధమానం చెందుతుందని కొనియాడారు. ఈ విధంగా పోరుమామిళ్ల ఆర్సి యం చర్చి తిరుణాల మహోత్సవం ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నా అని కొనియాడారు. పోమామిళ్ల విచారణ గురువు ఫాదర్ విజయ భాస్కర్ జాల చర్చికి రూపురేఖలు మార్చాడని కొనియాడారు. అనంతరం రాష్ట్ర అవార్డు గ్రహీత భజన పుల్లయ్య గారిచే గొప్ప కోలాటం ఏర్పాటు చేయడం జరిగింది. చుట్టుపక్కల నుంచి వచ్చిన ప్రజలు కోలాట కనువిందులు చేశాయి. అనంతరం వచ్చినటువంటి భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేత్రాసన వికార జనరల్ బాలరాజు, తలారి ఫైనాన్సియల్ అడ్మినిస్ట్రేటివ్ ఫాదర్ సురేష్, సంబటూరు సహాయ గురువు ఫాదర్ జయన్న, మేత్రాసన గురువులు సిస్టర్లు పాల్గొన్నారు.

ఈవోపీఆర్డీగా పట్నాయక్

విశాలాంధ్ర-రామాపురం: రామాపురం మండల పంచాయతీ విస్తీర్ణ అధికారిగా పట్నాయక్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన లక్కిరెడ్డిపల్లె మండలం లో ఈఓపిఆర్డీగా పని చేస్తూ బదిలీపై రామాపురంకు బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న ఉషారాణి లక్కిరెడ్డిపల్లి ఈఓపిఆర్డీగా బదిలీ అయ్యారు.

బజాజ్ ఫ్రీడమ్ బైక్ ప్రారంభం

విశాలాంధ్ర - ముద్దనూరు : ముద్దనూరు బజాజ్ షో రూంలో కొత్తగా వచ్చిన బజాజ్ ఫ్రీడమ్ బైక్ ను డా. నవజ్యోత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది, ఈ సందర్భంగా బజాజ్ షోరూం యజమాని నవజ్యోత్ రెడ్డి ని శాలువాతో సత్కరించి ఆగనించారు, నవజ్యోత్ రెడ్డి షోరూం వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజి యాదవ్, హేమంత్, నారాయణ షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

చండిదేవి అలంకరణలో అమ్మవారు

విశాలాంధ్ర - సుండుపల్లె: మండల కేంద్రమైన సుండుపల్లె లోని వైశ్యా బజారులోనీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం అమ్మవారి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజలు అర్చనలు నిర్వహించారు.ఇందులో భాగంగా ప్రతిరోజూ సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చండిదేవిగా పూజలు వుంటాయని ఆలయ పరిధిలోని భక్తులు తెలిపారు.5వ రోజు సోమవారం అమ్మ వారికి ప్రత్యేక అభిషేక పూజలు చేసి పట్టు వస్త్రాలతో లలిత దేవి అలంకరణ చేశారు.ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మ వారిని దర్శించుకుని పూజలు,అర్చనలు చేయించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మాచిరెడ్డిగారిపల్లె శివాలయంలో అమ్మవారికి ఆలయ పూజారి ప్రత్యేక అలంకరణ పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. తిమ్మసముద్రం ఏపూరమ్మ అమ్మవారికి5 వరోజు ప్రత్యేక అలంకరణ చేశారు.

ఘనంగా పంచామృతాభిషేకాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానం, రామేశ్వరంలో దసరా శరన్నవ రాత్రి ఉత్సవములను పురస్కరించుకొని 5వ రోజున సోమవారం నాడు ఉదయం 6గంటల నుండి స్వామి మరియు అమ్మవారికి పంచామృతాభిషేకము కార్యక్రమాలు నిర్వహించి ప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం 7గంటలకు దేవస్థానం నందు అమ్మవారు శ్రీ పార్వతి దేవి అలంకారంలో దర్శణం ఇవ్వడం జరిగింది. తదుపరి లలితా సహస్రనామ స్తోత్ర పారాయణ, కుంకుమార్చన జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ మార్తల రాజారెడ్డి, శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు, రామేశ్వరం గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

కువైట్‌లో స్వచ్ఛందంగా రక్తదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాజుపాళెం మండలంలోని కొర్రపాడు గ్రామానికి చెందిన మన ఫ్రెండ్స్ బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ టీం మెంబర్ మహబూబ్ షరీఫ్ కువైట్ దేశంలో ఆధన్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్‌లో స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్లు ఫౌండర్ ఎస్.మహమ్మద్ తెలిపారు. రక్తదానం చేసిన మహబూష్ షరీఫ్‌కు పౌండేషన్ తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రక్త దానం ప్రాణదానంతో సమానం అని తెలిపారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఉమర్ తెలిపారు.

రేపు చిలమకూరులో రైతు సదస్సు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో బుధవారం రైతు సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు ఇల్లూరు కృష్ణారెడ్డి తెలిపారు. వామికొండ రిజర్వాయర్‌కు సంబందించి పంట కాలువలను నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఈ సదస్సును ఏర్పా టు చేసినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ హాజరుకానున్నట్లు వారు తెలిపారు. వామి కొండ రిజర్వాయర్‌లో నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ పొలాలకు చేరకపోవడం దారుణమన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గొర్రె ఓబయ్య, ఏసన్న, బాబు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు కృషి

-నిరుద్యోగ యువతకు ఉపాధి

-అభివృద్ధి పథంలో జమ్మలమడుగు: ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి స్పష్టీకరణ

విశాలాంధ్ర -యర్రగుంట్ల: జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉక్కు పరిశ్రమ నిర్మాణంతో పాటు మరికొన్ని సిమెంట్ పరిశ్రమలు ఏర్పాటు కావడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి జరుగుతోందని స్థానిక ఎమ్మెల్యే చది పి రాళ్ల ఆదినారాయణ రెడ్డి స్పష్టం చేశారు .సోమవారం ఆయన ఎర్రగుంట్లలో విలేకరులతో మాట్లాడుతూ గత ఐదేళ్లపాటు అధికారాన్ని అనుభవించిన వైకాపా నాయకులు నియోజకవర్గంలో ఏమాత్రం అభివృద్ధి సాధించారో చెప్పాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలోకి వచ్చిన 120 రోజుల వ్యవధిలోనే మూడు ద పాలు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో వివిధ కంపెనీలను ఇక్కడకు ఆహ్వానించి జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని గుర్తు చేస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు శ్రీ కారం చుట్ట బోతున్నామని పేర్కొన్నారు .కేంద్ర ప్రభుత్వం ద్వారా పెద్ద మొత్తంలో నిధులు సమీకరిం చడం జరిగిందన్నారు. అన్ని రంగాల్లో మెరుగైన ఫలితాలు సాధించడం ద్వారా ప్రత్యర్థ పార్టీలను కోలుకోకుండా కట్టడి చేస్తామని హెచ్చరించారు ఇప్పటికైనా వైసీపీ నాయకులు వాస్తవాలను గ్రహిస్తే మంచిదని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవా ల్సి ఉంటుందని ఆదినారాయణ రెడ్డి హెచ్చరించారు .ఈ సమావేశంలో నియోజకవర్గ తెదేపా బాధ్యులు చది పి రాళ్ల భూపేష్ రెడ్డి ఎన్డీఏ కూటమి మండల ఇన్చార్జి తప్పెట్ల మధుసూదన్ రెడ్డి బిజెపి మండల బాధ్యులు మేకల జగన్మోహన్ రెడ్డి జనసేన పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ కూటమి పార్టీల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీల అమలుకు చర్యలు!

- పేదోడికి పట్టెడన్నం-తక్కువ ధరకే రుచికరమైన భోజనం
- అన్నాక్యాంటీన్‌ను ప్రారంభించిన ఆది, భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పురపాలిక పరిధిలోని ఆర్టీసీ బస్టాండు వెనుకవైపున గల అన్నా క్యాంటీన్‌ను సోమవారం స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆది నారా యణరెడ్డి నియోజకవర్గ తెదేపా బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి, జమ్మలమడుగు ఆర్డీఓ సాయిశ్రీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది, ఇన్‌ఛార్జి భూపేష్ స్వయంగా పలువురికి భోజనం వడ్డించారు. వీరు పేదలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ 2014-19 మధ్య తెదేపాప్రభుత్వ హయాంలో నిర్వహించిన అన్నాక్యాంటీన్లను గత వైకాపాప్రభుత్వం మూసివేసి నిరుపేదలను రోడ్డున పడేసిందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక తిరిగి అన్నాక్యాంటీన్లను అందుబాటులోకి తీసుకు వస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం తాజాగా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. పేదోడికి పట్టెడన్నం అందిం చడం ద్వారా వారి ఆకలి తీర్చినట్లు అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ నామమాత్రపుధరలతో మూడుపూటలా రుచికరమైన ఆహారం ప్రతిపేదవాడికి అందివ్వాలన్న ఉద్దేశ్యంతోనే కూటమి ప్రభుత్వం అన్నాక్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చిందని గుర్తుచేశారు. అంతకు ముందు నాలుగురోడ్ల కూడలి నుండి అన్నాక్యాంటీన్ వరకు బాణాసంచా పేలుళ్లు, డప్పు వాయిద్యాలతో ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, ఎన్డీయే కూటమి మండల ఇన్‌చార్జి తప్పెట్ల మధుసూదన్‌రెడ్డి, భాజపా మండల బాధ్యులు మేకల జగన్‌మోహన్‌రెడ్డి, తెదేపా పట్టణ, మండల బాధ్యులు సంజీవరెడ్డి, మాలెపాడు మోహన్‌రెడ్డి, కమీషనర్ శేషఫాణి, మేనేజర్ పుల్లయ్య, ఏఈ సురేష్, తాహసీల్దార్ శోభన్‌బాబుతో పాటు ఇతర అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-కడప : కమలాపురం మున్సిపాలిటీలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. కమలాపురం మున్సిపల్ చైర్మెన్‌తో సహా మరో నలుగురు కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం కడప నగరంలోని బిల్టప్ వద్ద ఉన్న పుత్తా ఎస్టేట్‌లో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కమలాపురం ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైత్యరెడ్డిలు వారిని కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానిం చారు. టీడీపీ కార్యాలయంలో కమలాపురం నగర పంచాయతీ వైసీపీ పార్టీ చైర్మన్ మార్పురి మేరీ టీడీపీ తీర్థం పుచ్చుకోగా వారితో పాటు కౌన్సిలర్లు షేక్ నూరి, రాజేశ్వరి, జాన్సీ, నాగమని టీడీపీ తీర్థం పుచ్చుకున్నా రు. వీరితో పాటు మాజీ జడ్పీటీసీ మస్తాన్, టీవీ సుబ్బారాయుడు,అల్లే రాజా రెడ్డి, ఖాద్రిలు కూడా టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే చైతన్య రెడ్డి చేస్తున్న అభివృద్ధికి చేయూతగా ఉంటూ ఎన్నుకున్న ప్రజలకు న్యాయం జరగాలి అంటే తప్పనిసరిగా ఎమ్మెల్యే చైతన్య రెడ్డి సహకారం ఉండాలని కోరుకుంటున్నామన్నారు.

శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారంలో అమ్మవారు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు అమ్మవారి శాలలో శరన్నవరాత్రి ఉత్సవాల లో భాగంగా సోమవారం శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారంలో అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న వారికి ధనధాన్యాలకు ఎటువంటి లోటు లేకుండా సంతోషంగా ఉండగలరు. ఆర్యవైశ్య కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి లేకుండా అమ్మవారి దర్శనానికి ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

డిప్యూటీ తాసిల్దార్‌కు సన్మానం

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరుమండల డిప్యూటీ తాసిల్దార్ గా మరియు మండలం ఇంచార్జ్ తాసిల్దారు గా పనిచేస్తున్న రవి శంకర్ కు రెవిన్యూ అధికారులు వీఆర్వోలు వీఆర్ఏ ల సంగం రాష్ట్ర అధ్యక్షుడు నల్లి పోగు నాగేశం సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందఠరేగా రెవెన్యూ సిబ్బంది మాట్లాడుతూ అధికారులు అధికార దర్పాన్ని ప్రదర్శిస్తూ కింది స్థాయి సిబ్బందిని వేధిస్తుంటారు. కానీ ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ తాసిల్దార్ మాత్రం పనుల నిమిత్తం వచ్చిన వారిని చిరునవ్వుతో పలకరిస్తూ వారి సమస్యలను తక్షణమే పరిష్కారం చేస్తూ ప్రజల మదిలో నిలిచిపోయారన్నారు. ఉద్యోగస్తులకు బదిలీలు సర్వసాధారణమైనప్పటికీ ఇలాంటి అధికారికి వీడ్కోలు పడకడం బాధాకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ వేణు, బండయ్య, డీలర్లు మరియు వీఆర్ఏలు పాల్గొన్నారు.

డిప్యూటీ తాసిల్దార్‌గా శిరీష

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు మండల డిప్యూటీ తాసిల్దార్ గా శిరీష నూతన బాధ్య తలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ తాసిల్దార్ రవిశంకర్ బదిలీపై కాశినాయన మండలానికి వెళ్లగా గోపవరం డిప్యూటీ తహసిల్దార్ గ పనిచేస్తున్న శిరీష బదిలీపై అట్లూరుకు వచ్చేశారు. సందఠరేగా డిప్యూటీ తాసిల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులు ప్రజా ప్రతినిధుల సహకారంతో మండలంలో నెలకొన్న రెవిన్యూ సమస్యలను పరిష్కరిస్తానన్నారు. అనంతరం బదిలీపై వెళుతున్న ఇంచార్జ్ తాసిల్దార్ రవిశంకర్ ను కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మోహిని అలంకారంలో శ్రీ కన్యకా పరమేశ్వరి

విశాలాంధ్ర-నందలూరు : శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 5 వరోజు సోమవారం రాత్రి తోటోత్సవం, మోహిని అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం పురోహితులు బండాత్మకూర్ శివకుమార్ శర్మ, ఆలయ అర్చకులు చెరుకుముడి మృత్యుంజయ రావు ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, చండీ పారాయణం నిర్వహించారు. సాయంత్రం మహిళలు సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తమ మొక్కలను తీర్చుకున్నారు. ఆలయ నిర్వహకులు తీర్థప్రసాదాలను అందజేశారు. రాత్రి ఉదయదారులుగా గెలివి నాగరత్నం శెట్టి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. అనంతరం అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు యంబలూరు నరసింహస్వామి, మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రెటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్, సంయుక్త కార్యదర్శులు యంబలూరు నరసింహ ప్రసాద్, మంచి కంటి నారాయణ, యువజన సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు భూపాలం సునీల్ కుమార్, గెలివి లోకేష్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాల స్థాయిలో వృత్తి విద్య ఇంటెన్షిప్ ఉపాధికి తొలిమెట్టు

విశాలాంధ్ర -కడప : వృత్తి విద్యలో భాగంగా జిల్లా పరిషత్ చింతకొమ్మదిన్నె ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే ఇంటెన్షిప్ లో పాల్గొనడం ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చునని జిల్లా జిసిడిఓ విజయ కుమారి గారు తెలిపారు. స్థానిక అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, చింతకొమ్మదిన్నె, కడప మరియు ప్రభుత్వ ఐటిఐ కళాశాల, కడప, 132/33 కెవి సబ్‌స్టేషన్ చింతకొమ్మదిన్నె మరియు 33/11 కెవి సబ్‌స్టేషన్ల లను సందర్శించి ఇంటర్ షిప్ చేస్తున్న విద్యార్థులు తో వ ృత్తి విద్య యొక్క ఉపయోగాలను వివరించినారు మరియు ప్రస్తుతము పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇది చాలా ఉపయోగపడుతుందని తెలిపారు.ఇక్కడ జరుగుతున్న వ ృత్తి విద్య ఇంటెన్షిప్ పట్ల సంత ృప్తి వెక్తపరిచారు .ఈ కార్యక్రమంలో ఒకేషనల్ కో-ఆర్డినేటర్లు వృత్తి విద్యా ఉపాధ్యారాలు వాణి, అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ సిబ్బంది, ఐటిఐ కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

వీధి లైట్లకు మరమ్మతులు చేపట్టిన సర్పంచ్, సెక్రటరీ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి పంచాయితీ పరిధిలోని కటికంవారిపల్లి, పున్నాటివారిపల్లి, అరుంధతివాడ, బొంతవారిపల్లి, పుటికవారిపల్లి,జె వడ్డిపల్లి, ముదినేపల్లి తదితర గ్రామాలలో దెబ్బతిన్న వీధిలైట్లకు సోమవారం సర్పంచ్ నూకపాపుగారి జైపాల్ రెడ్డి,పంచాయితీ సెక్రటరీ తురక భారతి అద్వర్యంలో మరమ్మతులు చేపట్టారు.వీధి లైట్లు వెలిగించడంతో స్థానికులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామాలలో దశల వారీగా వీధి లైట్లకు మరమ్మతులు చేపడతామని పేర్కొన్నారు.

రోడ్డుపైన వాహనాలు పార్కింగ్ చేస్తే చర్యలు

విశాలాంధ్ర - బద్వేలు : సోమవారం సాయంత్రం అర్బన్ సిఐ రాజగోపాల్ ఆదేశాల మేరకు బద్వేల్ పట్టణంలోని నాలుగు రోడ్ల కుడల వద్ద అర్బన్ ఎస్ఐ రవికుమార్ గారు వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనదారులు రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ నిలిపి ట్రాఫిక్ అంతరానికి గురైతే అటువంటి వాహనదారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు, అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే తప్పనిసరిగా జరిమానా తప్పదన్నారు, వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్ పొల్యూషన్ తోపాటు పలు రకాల పత్రాలను వెంట పెట్టుకోవాలని ఎస్ఐ రవికుమార్ పలువురు వాహనదారులకు సూచించారు, టౌన్ పరిధిలో వాహనాలు ఓవర్ స్పీడ్ తగ్గించి నెమ్మదిగా వెళ్లాలని ఎక్కువ ఆరన్ సౌండ్ చేయకుండా ఉండేలా వాహనదారులు చూసుకోవాలన్నారు, అనంతరం వాహనాలకు సంబంధించిన పత్రాలు లేని వారికి మరియు డ్రైవింగ్ లైసెన్స్ లేని కొందరికి జరిమానా విధించారు.ఈ వాహనాల తనిఖీ లో పోలీస్ సిబ్బంది డి, నరసింహులు ఆర్ లక్ష్మీ నరసయ్య,తో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐగా సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐగా వి.సుబ్బారెడ్డి బాధ్యతలు సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా తయారీ, అక్రమంగా విక్రయించడం చట్టారీత్య నేరమని వారు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ.సుబ్బారెడ్డి తెలిపారు.

వ్యవసాయ కూలీలకు, దళితులకు

ప్రభుత్వ భూములు ఇచ్చేంతవరకు పోరాడుతాం:బికెఎంయూ, డిహెచ్‌పిఎస్

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ రెవిన్యూ డివిజన్ వ్యాప్తంగా ఉన్న ప్రతి మండలంలోని గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీలకు, దళితులకు మూడు ఎకరాల ప్రభుత్వ భూమి, మూడు సెట్ల ఇంటి స్థలాన్ని కేటాయించాలని, ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బద్వేల్ ఆర్డీవో కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు.. ఈ ధర్నాను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఇమ్మానియేల్ మాట్లాడుతూ. బద్వేల్, మైదుకూరు నియోజకవర్గంలో వేల ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ నేటికీ మాకు భూములు పంపిణీ చేయండపి వేడుకుంటున్నారని ఇది చాలా దుర్మార్గమన్నారు 1 బద్వేల్ మండలం ఆనందనగర్ ఎస్టి కాలనీలో కొంతమంది యానాదులకు ప్రభుత్వ భూములు పట్టాలు ఇచ్చినప్పటికీ వారి భూములు ఎక్కడ ఉన్నాయో చూపించిన దాఖలాలు లేవన్నారు. ఈ విషయంపై బద్వేల్ ఆర్డీవో దృష్టికి తీసుకుపోగా ఆయన తక్షణమే స్పందించి సంబంధిత బద్వేల్ తాసిల్దార్ గారికి ఎండార్స్ చేయడంతో తక్షణమే బద్వేల్ ఎమ్మార్వో స్పందించడం జరిగిందని అయితే ఆ ఎస్టీలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం నిర్వహిస్తామని వారు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలతో అసైన్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించి లబ్ధిదారుల జాబితా విడుదల చేయకపోతే ఉద్యమిస్తామన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షావలి, డిహెచ్పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగే వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షులు పెంచలయ్య పట్టణ కార్యదర్శి మునిరత్నం, వ్యవసాయ కార్మిక సంఘం గోపవరం మండల కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా, నాయకులు హరి, దాసు వెంకటేష్ ఓబులేసు సుబ్బరాయుడు రాజశేఖర్ శీను సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం:బత్యాల

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండ లంలో మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉంటాం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు భరోసా ఇచ్చారు.శెట్టిగుంట గ్రామ నివాసి సాలాపక్షి మునికృష్ణ, కోడూరు టౌన్‌లోని పగడాలపల్లి నివాసి కొండలగారి నరసింహులు ఆనారోగ్యంతో ఆఖస్మికంగా మృతి చెందారు.విషయం తెలుసుకున్న బత్యాల చంగల్ రాయులు హుటాహుటిన మృతుల నివాసాలకు వెళ్లి మృతదేహాలపై పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతులకు సంతాపం, వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఆధైర్యపడవద్దు మీకు తాముఅండగా ఉంటామని భుజం తట్టి భరోసా ఇచ్చారు. ఈయన వెంట కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

రైతు పక్షపాతి మండిపల్లికి కృతజ్ఞతలు

విశాలాంధ్ర- పీలేరు : అన్నమయ్య జిల్లాలో ప్రతి ఏటా దాదాపు లక్ష హెక్టార్లలో వేరుశనగ సాగు అవడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం అతివ ృష్టి లేక అనావృష్టి వల్ల రైతులు పంట నాణ్యతను లేక దిగుబడిని కోల్పోతున్నారు. ఈ సంవత్సరం కూడా ఆశాజనకంగా వర్షాలు పడకపోవడం వలన వేరుశనగ పంట వేసిన రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగింది. ఇందుకుగాను ప్రభుత్వం 9500 కింటాళ్ళ ఉలవలను అన్నమయ్య జిల్లాకు కేటాయించడం జరిగింది. క్షేత్రస్థాయిలో అన్నమయ్య జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మరియు ఈ సంవత్సరం వేరుశనగ పంట నష్ట తీవ్రతను గుర్తించిన అన్నమయ్య జిల్లా వాసి అయిన రాష్ట్ర క్రీడ యువజన రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రభుత్వంతో మాట్లాడి జిల్లాకు అదనంగా 6000 క్వింటాళ్ల ఉలవలను తెప్పించడం సంతోషదాయకమని జిల్లాలోని రైతుల తరపున పీలేరు కు చెందిన ప్రక ృతి వ్యవసాయ నిపుణులు బోధి షావలి ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు.

మద్యం దుకాణాలకు దరఖాస్తులు చేసుకొనుటకు

గెజిట్ నోటిఫికేషన్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు సర్కిల్ పరిధిలోని మొత్తం తొమ్మిది మద్యం దుకాణాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం అయినదని పీలేరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ.వి.సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పీలేరు సర్కిల్ పరిధిలోని పీలేరు మండలంలో 6, కలకడ మండలంలో రెండు, కేవీ పల్లి మండలంలో ఒకటి చొప్పున దరఖాస్తులు ఆహ్వానిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం అయినదని తెలిపారు.అలాగే ధరఖాస్తులను ఆన్లైన్ మరియు హాఫ్ లైన్ విధానంలో కూడా సమర్పించవచ్చునని నాన్ రిఫరబుల్ రిజిస్ట్రేషన్ చార్జ్ కింద రెండు లక్షల రూపాయలు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ఒక వ్యక్తిఎన్ని షాపులకైనా దరఖాస్తులు సమర్పించవచ్చునని లాటరీ పద్ధతిన ఆ వ్యక్తికి ఎన్ని షాపులైనా దక్కించుకోవచ్చునని తెలిపారు. ఈ నెల 9వ తేదీ వరకు దరఖాస్తులు సాయంత్రం ఐదు గంటల వరకు చేసుకోవచ్చని అన్నారు. అలాగే లాటరీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా ఎటువంటి అపోహలకు తావు లేకుండా ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ నెల 11న అన్నమయ్య జిల్లా రాయచోటిలోని చిత్తూర్ రోడ్డు నందు లయ గార్డెన్స్ పుష్కమి గ్రూప్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించబడుతుందని తెలిపారు.

వివో సమావేశం జరగకుండా అడ్డుపడుతున్న వారిపై

చర్యలు తీసుకోవాలి

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

విశాలాంధ్ర-పీలేరు : కె.వి.పల్లి మండలం తిమ్మాపురం గ్రామ పంచాయతీ వెలుగు సంఘం వివో సమావేశం జరగకుండా అడ్డుకుంటున్న రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని ప్రతి నెలా వీఓ సమావేశం జరిగే లాగా సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ డిమాండ్ చేశారు.ఆ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గ్రూపు సభ్యులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిమ్మాపురం గ్రామంలో 40 పొదుపు సంఘాలలో దాదాపు 400 మంది సభ్యులు ఉన్నారని అంత పెద్ద వివోలో వెలుగు సంఘాల స్వయం ప్రతిపత్తి దెబ్బతీసే విధంగా కెవి పల్ల మండల అధికార పార్టీ రాజకీయ నాయకులు జోక్యం చేసుకుని అధికారులను భయపెట్టి వివో సమావేశం జరగనీయకుండా గ్రూపు సభ్యులను ఇబ్బందులు గురి చేసే వారి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు వీఓ సమావేశం జరిపి సభ్యులకు న్యాయం చేయాలని లేకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన చేపడతామన్నారు.

రచ్చకెక్కిన రాజంపేట రాజకీయం.!

నేతల ఆధిపత్య పోరు తారాస్థాయికి చేరిన వైనం- నియోజకవర్గ కార్యకర్తల్లోనూ అయోమయం

కుక్కలు చించిన విస్తరిలా క్యాడర్ - అభివృద్ధిని మరచి ఆధిపత్యానికి పాకులాట -అధిష్టానం కల్పించుకోకపోతే అధోగతే...



విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్ర రాజకీయాలనే శాసించే రాజంపేట నియోజకవర్గంలో నేతల మధ్య ఆధిపత్య పోరు తారాస్థాయికి చేరిందని చెప్పడంలో సందేహం లేదు. నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ నేతల్లో తలెత్తిన ఆదిపత్య పోరుకు ఈనాటికి తెరపడలేదు. నాడు ఎమ్మెల్యే టికెట్ కోసం మొదలైన ఈ పోరు ప్రస్తుతం నియోజకవర్గ ఇన్చార్జి పదవి వరకు కొనసాగుతోంది. నాడు నియోజకవర్గ ఇన్చార్జిగా బత్యాల చెంగల రాయుడు కార్యకర్తలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో తనదైన శైలిలో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు అనేక సేవా కార్యక్రమాలను చేపట్టి కార్యకర్తలకు అండగా నిలబడి అధికార పార్టీకి దీటుగా క్యాడర్ ను బలోపేతం చేశారు. వీరిరువురూ అసెంబ్లీ టికెట్ ఆశించి భంగపడ్డారు.అయితే, అధిష్టానం వీరందరినీ కాదని మాజీ ఎంపీ, ఎమ్మెల్యే పాలకొండ్రాయుడు తనయుడు సుగవాసి బాలసుబ్రమణ్యం ను బరిలోదించింది. కేవలం ఎన్నికలకు 20 రోజుల వ్యవధిలో అభ్యర్థిని ప్రకటించడంతో సమయాభావం వలన సుగవాసి ఓటమిపాలవ్వడం తెలిసిన విషయమే. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఓటమిపాలైన ప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా కూటమి సునామీ సృష్టించి అధికారం చేజిక్కించు కుంది. ప్రభుత్వం ఏర్పడ్డాక రాజంపేట నియోజకవర్గంలో ఇన్చార్జి పదవి కోసం టికెట్ ఆశించిన నేతల మధ్య కోల్డ్ వార్ మొదలైంది. ఎన్నికల ముందే బత్యాల చెంగలరాయుడు రాజంపేట నియోజకవర్గాన్ని వదిలి రైల్వే కోడూరు లో కూటమి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశారు. ఈ నేపథ్యంలో ప్రధానంగా రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, సుగవాసి బాలసుబ్రమణ్యం మధ్య పోటీ మొదలైంది. ఈ నేపథ్యంలో పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో సుడిగాలి పర్యటన చేపడుతున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరి అందేలా సమిష్టి కృషితో ముందుకు సాగుతున్నారు.ఇటీవల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడలో నిర్వహించిన ఇన్చార్జిల సమావేశానికి సుగవాసి బాలసుబ్రమణ్యం హాజరవ్వడంతో ఇన్చార్జి ఆయనే అని సుగవాసి వర్గీయులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. మరోవైపు పార్టీ జాతీయ అధ్యక్షులు గానీ, రాష్ట్ర అధ్యక్షులు గానీ అధికారికంగా ఇంచార్జిని ప్రకటించలేదని సోషల్ మీడియాలో వైరల్ అయ్యి రచ్చ మొదలైంది.ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రెండవ విడత అన్నా క్యాంటీన్ల ప్రారంభోత్సవం సందర్భంగా రాజంపేటలో అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవంలో నేతల మధ్య వర్గ పోరు బహిర్గతమైంది. అప్పటివరకు అంతర్గతంగా జరుగుతున్న ఆధిపత్య వర్గ పోరు తారాస్థాయికి చేరుకోవడంతో ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమ నిర్వహణకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని రాజంపేట నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించింది. కానీ నేతల మధ్య సమన్వయం లేకపోవడంతో నియోజకవర్గంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం అభాసుపాలయ్యిందని చెప్పడంలో సందేహం లేదు. కార్యక్రమంలో ఎక్కడా కూడా అధికారులు పాల్గొనక పోవడంతో ప్రజా సమస్యలు పక్కదారి పట్టాయి. ఈ నేపథ్యంలో సుగవాసి బాలసుబ్రమణ్యం ఇటీవల టీ.సుండుపల్లి, ఒంటిమిట్ట, రాజంపేటలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలలో పాల్గొని అగ్ర నేతలను టార్గెట్ చేసుకొని బహిరంగంగానే విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అవినీతి పరులకు కొమ్ముకాస్తున్నాడని, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి అనుకూలంగా సహాయ సహకారాలు అందిస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సుగవాసి పాల్గొనే ప్రజా దర్బార్ కార్యక్రమాలకు అధికారులు ఎవరూ వెళ్లకుండా జిల్లా ఉన్నతాధికారి ద్వారా ఆదేశాలు జారీ చేసినట్లు ఆరోపించారు. వైసిపి కోవర్టుగా ఉంటూ తనను ఎన్నికలలో ఓడించారని మాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, మేడా బాబు ను విమర్శించారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ ను సైతం చంద్రబాబుతో ప్రమేయం లేకుండానే సమన్వయకర్తలను నియమించడంలో సొంత నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. దీంతో రాజంపేట నియోజకవర్గం లోనే కాక అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీతో పాటు విపక్ష నేతల్లో సైతం పెద్ద ఎత్తున చర్చకు దారితీసి టిడిపి శ్రేణుల్లో గొప్ప అలజడి మొదలైంది. ఐదేళ్లపాటు వైసీపీ నేతల ఆధిపత్యం ముందు నిలబడి పార్టీ కోసం అవమానాలతో పాటు అనేక అవస్థలను ఎదుర్కొన్న కార్యకర్తలు ఎవరి వెంట నిలబడాలో, తమ సమస్యలు ఎవరికి విన్నవించుకోవాలో తెలియక సందిగ్ధ స్థితిలో తలలు పట్టుకుంటున్నారు. ఒక రకంగా చెప్పాలంటే రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్య కర్తలు, క్యాడర్ కుక్కలు చింపిన విస్తరిలా తయారైందని ఎవరికి వారే గుసగుసలాడు కుంటున్నారు. అన్ని అర్హతలు కలిగిన రాజంపేట జిల్లా కేంద్రాన్ని కోల్పోవడం, వైద్య కళాశాలతో పాటు ప్రధాన కార్యాలయాలు తరలిపోవడంతో నిశ్చేస్టులై ఉన్న నియోజకవర్గ ప్రజలను వెన్ను తట్టి నడిపే నాయకుడు లేడని, ప్రధానంగా వైసీపీ ప్రభుత్వంలో జరిగిన భూ అక్రమాలపై విచారణ జరిపించాలని కార్యకర్తలు అభిప్రా యాలను వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక పట్టణంలో ఉన్నటువంటి ట్రాఫిక్ సమస్యను తీర్చి, పరిశ్రమలు స్థాపించి గల్ఫ్ వలసలను నియంత్రించి, అన్నమయ్య డ్యాం పునర్నిర్మాణం చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడపాల్సింది పోయి ఆదిపత్యం కోసం పాకులాడడం ఏంటని పార్టీ కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజానీకం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధిష్టానం కల్పించుకుని వర్గ పోరుకు తెరదించకపోతే నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధోగతి పాలవ్వడం ఖాయమని టిడిపి అభిమానులు, కార్యకర్తలు చర్చించుకుం టున్నారు. మరోవైపు సోషల్ మీడియాలో అధ్యక్షా.. నియోజకవర్గంలో ఈ గోలేంటి?, అని పార్టీ అధిష్టానాన్ని ప్రశ్నిస్తున్నారు. రాజంపేట నియోజకవర్గం పై టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే.!

పేరుకే స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ - సౌకర్యాలు అన్ని ఆర్డినరే

విశాలాంధ్ర-రాయచోటి : రాయచోటి పట్టణం దినదినాభివృద్ధి చెందుతుంది పట్టణ సరిహద్దు ప్రాంతాలు క్రమంగా విస్తరిస్తుంది కానీ పట్టణంలో ఉన్న ఖాళీ స్థలాలు వ్యర్థ పదార్థాలకు నిలయంగా మారుతున్నాయి. దీంతో అపరిశుభ్రతకు నిలయాలుగా మారుతున్నాయి. ఇందులో మురుగు కాలువలు పిచ్చి మొక్కలు చెత్తాచెదారం ఉండడంతో విష సర్పాలు సంచరిస్తున్నాయి. పట్టణంలో ఖాళీ స్థలాల దుస్థితి పట్టించుకున్న దాఖలాలు లేవు మున్సిపల్ కార్మికులు చెత్త వాహనాల ద్వారా ఇంటిలోని చెత్తాచెదారం బుట్టలను మాత్రం తీసుకెళుతున్నారు. ఖాళీ స్థలాల్లో మాత్రం కంపోస్ట్ యార్డుల లాగా తయారై పక్కనే నివసిస్తున్న వారిని తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు దోమలు పెరిగి తద్వారా ప్రజలు పలు రకాల వ్యాధులకు గురవుతున్నారు. అధికారులు మొక్కుబడిగా చర్యలు చేపడుతున్నాడంతో ఖాళీ స్థలాల పక్కన నివసించే వారు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. మున్సిపాలిటీ అధికారులు ఖాళీ స్థలాలను గుర్తించి వాటి యజమానులకు నోటీసులు అందించాల్సి ఉంది. కానీ అధికారుల ఆ దిశగా దృష్టి సారించడం లేదు. దీంతో యజమానులు కూడా ఎన్నేళ్లు స్థలాలు ఖాళీగా ఉన్న మనల్ని అడిగేది ఎవరు అన్నట్లు సంవత్సరాల తరబడి స్థలాలను ఖాళీగానే వదిలేస్తున్నారు. వాటిలో చుట్టుపక్కల ఇళ్లలో నివసించేవారు చెత్తాచెదారం ఖాళీ ప్రాంతంలోనే వేస్తున్నారు ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇచ్చి వారి నుంచి క్యాపిటల్ విలువ మీద పన్ను విధిస్తే మున్సిపాలిటీ ఆదాయం పెరుగుతుంది ఆ దిశలో అధికారులు ఆలోచించాల్సిన అవసరం ఉంది. వార్డుల్లో సానిటరీ ఇన్స్పెక్టర్లు పరిశీలించి కాలే స్థలాలను గుర్తించి ఆయా యజమానులు పిలిపించి అభివృద్ధి చేసుకోవాలని ఆదేశించాలి, అయితే అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. నూతన పురపాలక చట్టం ప్రకారం ఖాళీ ప్లాట్లు స్థానికులకు ఇబ్బందిగా మారితే చర్యలు తీసుకోవాలి. అధికారులు సత్వరమే వాటిని గుర్తించి సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేయాలి. గడువులోగా స్పందించకుంటే అధికారులే ఆ ప్లాట్లను అపరిశుభ్రతను తొలగించి చదును చేయాలి, అందుకు ఎంత ఖర్చవుతుందో స్థలాల యజమాను నుంచి వసూలు చేయాలి కానీ అధికారులు కేవలం సర్వేలకే పరిమితం అవుతున్నారు. మురుగు కాలవలు చాలా ప్రాంతాల్లో లేకపోవడంతో మురుగునీరు అంతా ఇళ్ల మధ్య నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమల బెడద పెరిగి జ్వరాల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు మున్సిపాలిటీ పరిధిలో ఫాగింగ్ యంత్రాలు ద్వారా సాయంత్రం వేళ ఫాగింగ్ చేయాలి అయితే రాయచోటి మున్సిపాలిటీలో ఎక్కడా ఫాగింగ్ చేయడం లేదు. ఇకనైనా అధికారులు స్పందించి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలసమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

డిఎఫ్ఓ వివేక్ జిల్లాకు చేసిన సేవలు మరువలేనివి

విశాలాంధ్ర–రాయచోటి : బదిలీపై వెళ్తున్న డిఎఫ్ఓ వివేక్ జిల్లాకు చేసిన సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో పాటు పలువురు కొనియాడారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్ లోని సమావేశ హాలులో జిల్లా డిఎఫ్ఓ వివేక్ బదిలీపై వెళున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన జిల్లాలో డిఎఫ్ఓ వివేక్ తన విధులను అత్యంత సమర్థవంతంగా నిర్వహించారని, ఆయన జిల్లాకు చేసిన మరువలేనివని పేర్కొన్నారు. డిఎఫ్ఓ వివేక్ మాట్లాడుతూ జిల్లా నందు తాను విధులు నిర్వహించిన కాలంలో జిల్లా ఉన్నత స్థాయి అధికారులు, యంత్రాంగం పూర్తిగా తనకు సహాయ సహకారాలు అందించి తోడ్పాటు ఇవ్వడం జరిగిందని, ఇందుకు తన కతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం డిఎఫ్ఓ వివేక్‌ను పూల మొక్కలు ఇచ్చి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ సత్య నారాయణరావు, సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నైదియాదేవి, రంగస్వామి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడా పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర – కమలాపురం : నగరంలోని పి.వి.ఎస్. ఆర్ జూనియర్ కళాశాల కు విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడా పోటీల కు ఎంపికైనట్లు ఆ ప్రిన్సిపల్ రమణా రెడ్డి సోమవారం తెలిపారు. రాజమండ్రిలోని ఆర్ట్స్ కళాశాల లో మైదానంలో నిర్వహించిన స్టేట్ లెవల్ అథ్లెటిక్స్ అండర్ 16 లో ఆ కళాశాల విద్యార్థులు క్రీడా పోటీలలో హాజరయ్యారు.పరుగు 600 మీటర్ల క్రీడా పోటీలలో ఆ కళాశాలకు చెందినా విద్యార్థులు బి.సాయి జి నందిని అథ్లెటిక్‌లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈనెల 4 నుంచి 6 వరకు జరిగిన రాజమండ్రి లోని ఆర్ట్స్ స్టేట్ లెవల్ అథ్లెటిక్స్ అండర్ 16.అండర్‌లో 20ప్రతిభ కనబరిచి ప్రథమ ద్వితీయ స్థానాలు నిలిచారు. ఈనెల 17 తేదీన నుంచిగుంటూరులో జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారన్నారు. అంతకుముందే ఆ కళాశాల విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిడి ఖాదర్ రెడ్డి పాల్గొన్నారు.

మండల అభివృద్ధి అధికారిగా ఆర్.రమణారెడ్డి

విశాలాంధ్ర–పోరుమామిళ్ల రూరల్ : కలసపాడు ఎంపీడీవో కార్యాలయం లో సోమవారం ఆర్ రమణారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న వరప్రసాదరావు బదిలీపై కర్నూలు జిల్లాకు వెళ్లారు. మైదుకూరు మండలం పంచాయతీరాజ్ విస్తరణ అధికారిగా పని చేస్తున్నా రమణా రెడ్డి బదిలీపై పోరుమామిళ్ల మండలానికి వచ్చారు. ఆయనకే ఎంపీడీవోగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగించారు. మేరకు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండడంతో పాటు మండల అభివృద్ధికి పాటు పడతానని చెప్పారు. ఈ సందరర్భంగా పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది రమణారెడ్డిని, ఇక్కడి నుంచి బదిలీపై వెళ్తున్న పంచాయతీరాజ్ విస్తరణ అధికారి యాస్మిన్ మెహతాబ్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఉపాధి హామీ పథకం వైస్ చైర్మన్ ముత్తుముల మల్లేశ్వర్ రెడ్డి మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం

వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చడం లో ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్తిగా విఫలం చెందారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. సోమవారం పోరెడ్డి నరసింహారెడ్డి స్వగృహ ఆవరణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నన్ను నియమించినందుకు జగన్‌మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో విఫలం చెందారన్నారు. కేవలం సామాజిక పెన్షన్లు తప్ప ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని అన్నారు. తల్లికి వందనం, ఆడపిల్లకు 1500, మహిళలకు ఉచిత బస్సు, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఫ్రీ, రైతులకు రుణమాఫి తదితర పథకాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక పింఛన్లు మినహా ఏ పథకం అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 100రోజుల వేడుకలు సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రశ్నిస్తానన్నా ఉద్దేశ్యంతో తిరుమలలో కల్తీ లడ్డు వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారన్నారు. కల్తీ లడ్డు వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలు స్పష్టంగా ఉన్న కల్తీ లడ్డుపై విచారణ చేపట్టాలనుకోవడం నీచ రాజకీయాలకు నిదర్శణం అన్నారు. అలాగే విజయవాడ వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. వరద బాధితుల సహాయార్థం వచ్చిన నిధులు ప్రక్కదారి పట్టాయన్నారు. కొవ్వత్తులు, అగ్గిపెట్టెలకే 26 కోట్లు, అలాగే పులి హోర ప్యాకెట్లకు 360కోట్లు ఖర్చు చేశారని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. మహిళలు, చిన్న పిల్లల ప్రాణాల కు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ ప్రభుత్వం ప్రజా రక్షక ప్రభుత్వం కాదని, ప్రజా భక్షక ప్రభుత్వం అని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మీదేవి, కౌన్సిలర్లు వెంకటసుబ్బారెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, ఆంజనేయులు, గుర్రం లావణ్య తదితరులు పాల్గొన్నారు.

చెత్తను తరలించే వాహనాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలి

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : చెత్తను తరలించే వాహనాలు ఎప్పటికప్పుడు మంమ్మతులు చేపట్టి చెత్తను తరలించేందుకు ఆటంకం లేకుండా చూడాలని కమిషనర్ కే రాకేష్ చంద్రం సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మార్నింగ్ విజిట్ లో భాగంగా ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్ నందు ఉన్నటువంటి వెహికల్ డిపో నందు, మాసాపేట సర్కిల్ సానిటేషన్ విభాగ అధికారులు, ఇంజనీరింగ్ విభాగా అధికారులతో పరిశీలించారు. ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్ నందు ఉన్నటువంటి వెహికల్ డిపోను పరిశీలిస్తూ అక్కడ ఉన్నటువంటి వాహనాలు యొక్క పట్టికలను పరిశీలించారు. పారిశుద్ధ వాహనాలు మరియు డీజిల్టిక్ వాహనాలు వాటికి కేటాయించిన సమయానికి విధులకు హాజరవుతున్నాయా లేదా అన్న విషయాన్ని గురించి ఆరా తీశారు. ప్రతి రోజు వాటి కేటాయించినటు వంటి ప్రాంతాలకు వాహనాలు సమయానికి వెళ్లేలా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగా అధికారు లకు ఆదేశం చారు. వాహనాలకు ఏవైనా మరమ్మతులు ఉండినచో వాటిని తక్షణమే చేయించి ఉప యోగం చాలా చర్యలు తీసుకోవాల్సిందిగా అక్కడ అధికారులకు ఆదేశం చారు. అనంతరం మాసాపేట సర్కిల్ నకు వెళ్ళు మార్గం అంతయు కూడా శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఎక్కడ ఎక్కడ ఉన్నటువంటి చెత్త పాయింట్లు తక్షణమే తొలిగించి విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా సానిటేషన్ విభాగా అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఇస్రో స్పేస్ వీక్

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : కేఎస్ఆర్ఎం, ఇస్రో సంయుక్తంగా ఈ నెల 7వ తేదీ నుంచి 9 వరకు కేఎస్ ఆర్ఎం ఇంజి నీరింగ్ కళాశాలలో వరల్డ్ స్పేస్ వీక్– 2024 కార్యక్ర మంలో భాగంగా స్పేస్ – వెదర్ చేంజ్ అనే థీమ్ తో అట్టహాసంగా ప్రారంభిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షార్ డైరెక్టర్ రమేష్ బాబు, ఎన్ఎస్ మురళి జోనల్ ఆఫీసరు ఏపీపీబి హాజరయ్యారు. ఇలాంటి స్పేస్ వీక్ ఎగ్జిబిషన్ వల్ల పిల్లలకు సృజనాత్మక ఆలోచనలు ఉద్భవించే ఆకాశం ఉంటుందని, దీంతోపాటు వారి ఆలోచనా విధానం పరిశోధన వైపు అడుగులు వేయడం సాధ్యం అవుతుంది అన్నారు.కార్యక్రమంలో భాగంగా సైన్స్ ఎగ్జిబిషన్, ఎలక్యూ షన్, ఎస్సే రైటింగ్, షార్ట్ ఫిల్మ్, సైన్స్ మోడల్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1వ తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివే విద్యార్థుల వరకు అందరూ పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా లోనీ వివిధ స్కూల్స్ మరియు కాలేజెస్ నుంచి 2000 మందికి పైగా ఇస్రో ఎగ్జిబిషన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం 25 మంది ఇస్రో సైంటిస్టులు సహాయసకరలు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ టి. ఎన్ ప్రసాద్, కల్చరల్ క్లబ్ కోఆర్డినేట్ డాక్టరు వీర శంకర్, కాలేజ్ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేట్ సురేష్ బాబు మరియు కమిటీ మెంబెర్స్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి

విశాలాంధ్ర – సంబేపల్లి : అన్నమయ్య జిల్లా, సంబేపల్లి మండలం, శెట్టిపల్లి గ్రామానికి చెందిన పలువురు వ్యవసాయ కూలీలు ఎస్. సోమవరం గ్రామంలో సోమవారం ఉదయం టమోటా పండ్లు కోయుటకు కూలి పనులకు వెళ్లి పిడుగుపాటుకు గురయ్యారు. మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో భారీవీదురుగాలులతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతూ.... ఎస్. సోమవరం గ్రామంలో పిడుగు పడడంతో అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందగా ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్స అందించడం జరుగుతోంది. ఈ సందరరేగా టిడిపి యువ నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పిడుగుపాటుకు గురైన క్షతగాత్రులను పరామర్శించి ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని వారికి ధైర్యం చెప్పారు.క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించి త్వరగా కోలుకునే విధంగా చూడాలని వైద్యాధికారులకు సూచించారు.

రీజనల్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రామ గిడ్డయ్య

విశాలాంధ్ర –కడప : వైద్య ,ఆరోగ్య శాఖ ప్రాంతీయ కార్యాలయం జోన్– 4 కడప రీజినల్ డైరెక్టర్ గా డాక్టర్ రామ గిడ్డయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన విశాఖపట్నం రీజనల్ డైరెక్టర్ గా పనిచేస్తూ బదిలీపై కడప ఆర్డీ గా వచ్చారు.బాధ్యతలు పెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పని చెప్తామని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించే లా వైద్య అధికారులు, సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసేలా కృషి చేస్తామన్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఆర్డీకి శుభాకాంక్షలు తెలిపారు. బొకేలు ఇచ్చి శాలువాతో సత్కరించారు.

ఆర్డీవో భానుశ్రీకి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర–పులివెందుల: పులివెందుల ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన భానుశ్రీకి అభినందనలు వెల్లువయ్యాయి. వివిధశాఖల అధికారులు, రాజకీయ నాయకులు ఆమెను కలుసుకుని అభినందిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి మహబూబ్‌బాషా, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసిం వలి, టీడీపీ నాయకుడు కాంబల్లి గంగాధర్ రెడ్డిలు కలుసుకుని పుష్ప గుచ్ఛాలతో అభినందించారు. పట్టణ పరిధిలో అనధికార గ్రావెల్ తవ్వకాల గురించి మహబూబ్‌బాషా ఆర్డీవోకు వివరించారు.

షాపులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

విశాలాంధ్ర– పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల పట్టణంలోని బంగారు వ్యాపారస్తులంతా తమ తమ షాపులలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి. శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ లో బంగారు వ్యాపారస్తుల యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ షాప్‌లకు బంగారం కొనడానికి వచ్చే కొత్త వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, దొంగ బంగారం అమ్మేవారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా బంగారం కుదువ పెట్టడానికి వచ్చినట్లయితే వారి పూర్తి వివరాలు పూర్వపరాలు పరిశీలించి తీసుకోవాలని తెలియజేశారు. మీ విలువైన వస్తువులను మీరే జాగ్రత్తగా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల బంగారు వ్యాపారస్తుల యాజమానులు పాల్గొన్నారు.